జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 11-7-2025 పేజీలు : 5

# ఎంపీటీసీల పునర్విభజన

పెద్దపల్లి :
వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిన మేరకు ప్రభుత్వం అప్రమత్తమైంది. మండల పరిషత్ స్థానాల పునర్విభజనకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కొద్ది రోజులకు కొన్ని కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగియగా, ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. గత నెలలో ప్రభుత్వం కార్పొరేషన్లు, కొన్ని మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయతీలు, వార్డులు కలపడంతో మండలాల్లో ఎంపీటీసీ స్థానాల పునర్విభజన అనివార్యమైంది. పునర్విభజనపై అభ్యంతరాలు స్వీకరించేం దుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన అన్ని మండల పరిషత్ కార్యాల యాల్లో ముసాయిదా జాబితాను మండల పరిషత్ అధికారులు పబ్లిష్ చేశారు.



## వచ్చే భవిష్యత్తు తరాల కోసం
# రాజకీయం చేయాలి

- రాజకీయాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి. - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



3 లో..

జగిత్యాల,జులై 10, (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 40 లక్షలతో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేసి, 20 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులు పరిశీలన చేసి,25 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో
# మెరుగైన విద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



2

## కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

భగత్‌నగర్, జూలై 10: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. గురువారం చింతకుంట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్



పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలను నిర్వహించాలన్నారు. రైతులు పోసిన నార్లు ఎండిపోతన్నాయని, సాగు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు



**కొనరావుపేట: జూలై.10(ప్రజా జ్యోతి):**
గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఆదేశాల మేరకు గురు పౌర్ణమి వేడుకలు మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భరత్ శర్మ గురువును శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాం జింక వెంకటి ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్ మోతుకు మోహన్ బూత్ అధ్యక్షులు బోయిని నరసయ్య బుర్ర శంకర్ పిల్లి వెంకటేష్ చక్రాల పర్శాయ్య లంబ వేణు మాదాసు రాజేశం శంకర్ దొంతుల శ్రీరాములు గాజుల రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ తగాద... ఓ కుటుంబం పై కాంగ్రెస్ నాయకుని దాడి

**హుజురాబాద్ రూరల్, జూలై 10(ప్రజా జ్యోతి):** భూ తగాదాలో నాపై దాడిచేసి గాయపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పెసరు కుమారస్వామి, అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని సైదాపూర్ మండలం లక్ష్మన్నపల్లి గ్రామానికి చెందిన దూడుగుంట రమణారెడ్డి- లక్ష్మీ దంపతులు కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... లస్మన్నపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 6 లో తమ తాతల కాలం నుండి రెండు ఎకరాల భూమి ఉందని తెలిపారు. మాకు చెందిన భూమిని సదరు వ్యక్తులు కబ్జా చేసి గృహాలు నిర్మించుకున్నారని పేర్కొన్నారు. తమ భూమి తమకు వదిలి పెట్టాలని గత కొన్నేళ్లుగా గ్రామ పెద్దల చుట్టూ, పోలీస్ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఆందోళన చేశారు. ఈ విషయంపై బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన పెసర కుమారస్వామి, పెసర హరీష్, పెసర శంకరయ్య, పెసర రాజయ్య, పెసర రమేష్, పెసర ఓం ప్రకాష్, పెసర కొమురయ్య, పెసర తిరుపతి, రేగుల చంద్రమౌళి, రేగుల సమ్మయ్య లు ఆ భూమి అయినట్టు మాపై దాడి చేసి గాయపరచారని తెలిపారు. గతంలో భూతగాద పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి అండదండలతో కుమారస్వామి, అనుచరులు మా కుటుంబంపై దాడి చేశారని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి సదురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా హాజరు కావాలి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి), జూలై 10:** నేటి సాయంత్రం 6 గంటలకు మంచిర్యాల జిల్లా లక్షట్ పేట రోడ్లో గల శుభం కన్వెన్షన్ హాల్ ,(మార్చ్ )లో ప్రదర్శించనున్న బుద్ధునితో నా ప్రయాణం - డా. అంబేద్కర్ నాటక ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై వీక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బౌద్ధం మతం కాదని మంచి జీవన విధానమని, బౌద్ధ ఔన్నత్యాన్ని బౌద్ధ ధమ్మ విశిష్టతను విశ్వజ్ఞాని డా. అంబేద్కర్ సుమారు 21 సంవత్సరాల సుదీర్ఘ అధ్యయనం పరిశోధన తరువాత ఐదు లక్షల మంది అనుయాయులతో ఈ దేశ అసలు సిసలు ధమ్మం బౌద్ధాన్ని స్వీకరించారని తెలిపారు. ఈ నాటికలో వాటిని అన్నిటినీ అద్భుతంగా ప్రదర్శిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు అందరూ వీక్షించాలని కోరారు. ప్రవేశం ఉచితం అని తెలియజేశారు . కులమత వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై నాటక ప్రదర్శనను వీక్షించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**


**- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-10:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, పల్లె దవాఖానా (సబ్ సెంటర్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, చెంచుల శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఓడేడు ఖమ్మం పల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఐకేపీ కేంద్రంలోని చిల్లి సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మచ్చుపేట గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పల్లె దవాఖాన ద్వారా గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు సిద్ధంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.పారుపల్లి గ్రామం లోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు తీసుకున్నారు. పాఠశాలలో నూతన ప్రీ ప్రైమరీ క్లాసును ప్రారంభించారు. అభివృద్ధి కోసం అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పారుపల్లి ఎంపియూపిఎస్ పీఎం శ్రీ క్రింద ఎంపికైందని, దీని అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెంచుల ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అర్హత ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలోని డిజిటల్ క్లాసుల పనితీరు మరియు ఉపాధ్యాయులు బోధించే బోధనా సరళి నీ పరిశీలించి విద్యార్థులతో డిజిటల్ క్లాసులపై విద్యార్థులు నేర్చుకున్న వాటిని డిజిటల్ క్లాసుల ద్వారా వివరించారు. ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసే చిల్లి సెంటర్ ను లాభసాటి గా నడపాలని, మహిళా సంఘాల ద్వారా కారంపొడి తయారు చేసి విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, ముత్తారం ఎంపిడిఓ సురేష్, ఐకేపి ఏపిఎం పద్మ, ఏఈ పంచాయతీ రాజ్ జగదీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మాజీ గవర్నర్ ను కలిసిన బిజెపి మండల నాయకులు



**కోనరావుపేట:జూలై.10(ప్రజా జ్యోతి):**
గురు పౌర్ణమి సందర్భంగా రాజకీయ గురువు అయినటువంటి మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ.మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా కృషి చేయాలని అన్నారు ఇందులో రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ కొనరావుపేట మండల ఉపాధ్యక్షులు చీకటి మధు సీనియర్ నాయకులు సుంకరి నరేందర్ ఉన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-రూ.6వేల పెన్షన్ వెంటనే అమలుచేయాలి -25న సమావేశానికి మందక్రిష్ణ రాక**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,( ప్రజాజ్యోతి) జూలై10:**
దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి వెంటనే అమలు పరచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెనులో విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, దివ్యాంగులకు రూ.6వేలు, వృద్దులు, వితంతువుల రూ.4వేలు బకాయిలతో సహా పెన్షన్ చెల్లించి కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. అధికారం లోకి వచ్చి 18నెలలు గడిచినా అర్హులైన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి సర్కారు మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 25న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సభను విజయవంతం చేయడానికి అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, మండల ఇంచార్జ్ అంబాల నరేష్, అమీన్ బేగ్, నరిగే మల్లేశ్వరి, శంకరయ్య, కన్నం రఘు, కాసర్ల సంపత్, కల్లెపల్లి రమేష్, గౌస్ పాషా, బుద్దె తిరుపతి, పల్లపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ముగిసిన సాయి సచ్చరిత్ర పారాయణం





**జగిత్యాల్ టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గత వారం రోజులుగా జరిగిన సాయి సచ్చరిత్ర పారాయణం గురువారం రోజున ఎంతో ఘనంగా ముగిశాయి.స్వామి పాదుకలకు పంచామృత అభిషేకం, భక్తుల స్వహస్తాలతో చేశారు. కలశ ఉద్వాసన, అవబృత స్నానం, పల్లకి సేవ ప్రముఖ పౌరాణిక పండితులు,సభాపతి, బ్రహ్మశ్రీ తిగుల్ల విశ్ణు శర్మ, ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్, నాగులకిషన్ గౌడ్, మారకైలాసం సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, అయిలినేని రామ్ కిషన్ రావు,తవుటు రవిచంద్ర, యాదగిరి మారుతి రావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చిలకమారి గంగాధర్, కదలి రామకృష్ణారావు, వొద్దినేని పురుషోత్తం రావు, భక్తులు మాతలు పాల్గొన్నారు.

## వచ్చే భవిష్యత్తు తరాల కోసం
# రాజకీయం చేయాలి

**- రాజకీయాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి. - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**





**జగిత్యాల,జులై 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 40 లక్షలతో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేసి, 20 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులు పరిశీలన చేసి,25 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే భవిష్యత్తు తరాల కోసం రాజకీయం చేయాలి వచ్చే ఎన్నికల కోసం కాదు రాజకీయాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి.ఇంకుడు గుంతల ఏర్పాటు తో భూగర్భ జలాలు పెరుగుతాయి.ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పైసా పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించదానికే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దావఖానాలు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎమ్మార్వో శ్రీనివాస్, డిఈ మిలింద్, ఎంపీఓ రవి బాబు,మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు చెరుకు జాన్,గర్వంధుల గంగన్న,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం బోనగిరి నారాయణ,నాయకులు గడ్డం నారాయణ రెడ్డి,సత్తి రెడ్డి,పురిపాటి రాజిరెడ్డి,మాజీ ఆత్మ ఛైర్మన్ ఏలేటి రాజిరెడ్డి మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం



**మెట్ పల్లి ప్రతినిధి, జులై 10, ప్రజా జ్యోతి :** టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా మెట్పల్లి కి వచ్చిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం అందిస్తూ రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యులు గోరుమంతుల సురేందర్ మన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నోటిఫికేషన్ ఇప్పటివరకు ప్రభుత్వం ఇవ్వడం లేదు ఎంతో మంది విద్యార్థులు నిరీక్షిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ గత సంవత్సరం విద్యార్థులకు ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్ యజమాన్యంకి ప్రభుత్వం డబ్బు చెల్లించక విద్యార్థులు ఇప్పటికి స్కూలుకు వెళ్లడం లేదు.రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో సరిపడ టీచర్స్ లేక విద్యార్థులకు సరియైన విద్యా బోధన అందడం లేదు గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై కూడా పరిష్కారం చూపాలని కోరుతూ గురువారం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యులు, ఎర్ర శేఖర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, రాజం, పవన్, శనిగారం ప్రశాంత్, బుడత నవీన్, మకిలి విజయ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బావిలో పడిన లారీని తీస్తుండగా క్రేన్ బోల్తా



**కొడిమ్యాల,జూలై 10,(ప్రజాజ్యోతి):** మండలం పూడూర్ నుండి గౌరాపూర్ కు వెళ్లే దారిలో బుధవారం ప్రమాదవశాత్తు బావిలో లారీ పడిపోయింది.బావిలో పడిన లారీని తీసే క్రమంలో క్రేన్ వైర్లు తెగిపోవడంతో ఒక్కసారిగా క్రేన్ బోల్తాపడింది.డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి క్రేన్ నుంచి సురక్షితంగా బయటపడ్డారు.దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.

## మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన జి షర్మిల



**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీకి జి షర్మిల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ఉద్యోగులు పూల మొక్కను పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల,జూలై 10,(ప్రజాజ్యోతి):** చొప్పదండి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గంగాధర క్రాస్ రోడ్ చర్చిలో గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పర్లపల్లి ఏలీయా,ఉపాధ్యక్షుడిగా జాన్,ప్రధాన కార్యదర్శిగా సాము వినయ్ కుమార్,సంయుక్త కార్యదర్శిగా అశోక్,కోశాధికారిగా టైటస్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఎస్.తిమోతి జయరాజ్,పి.అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఆరు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

## భగవత్ గీత శిక్షణ తరగతులు ప్రారంభం





**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం వాణి నగర్ లోని స్థానిక నారాయణ దాసు ఆశ్రమంలో గురువారం రోజున వేముల రాంరెడ్డి ఆధ్వర్యంలో భగవత్ గీత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. గురువారం నుండీ 10రోజుల పాటు సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు రోజు గంట పాటు ఈ శిక్షణ తరగతులు ఉంటాయని సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎలగంధుల కైలాసం, కటుకం సురేష్, నూనె కుమార్, మార రాజేశం, ప్రముఖ వ్యాఖ్యాత, ప్రముఖ బిల్డర్, వ్యాపార వేత్త, పాంపట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జంగమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజాజ్యోతి) జూలై10:**
వీరశైవ జంగమ సమాజం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మాణిక్యం శివశంకర్ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.గురువారంశ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అతితక్కువ జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో జంగమ సమాజం ఉందని, దీనివలన రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార, ఉపాధిపరంగా అవకాశాలు తక్కువగా దక్కుతున్నాయన్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడి రాజకీయాలను శాసించి, ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి ఫలాలను పొందేలా ఎదగుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉద్దండ నవీన్ కుమార్, కోశాధికారిగా పర్వతగిరి గురుమూర్తి, ఉపాధ్యక్షులుగా పొట్యాల శంకర్, ప్రచార కార్యదర్శిగా పత్తి పవన్, గౌరవాధ్యక్షులుగా భద్రన్న, కార్యవర్గ సభ్యులుగా శరత్, ప్రశాంత్ రాజు, ఉద్దండ రమేష్ కుమార్, మాణిక్యం సుధాకర్, శ్యాం భరత్, మునుగోటి పెంటయ్య, రాజేష్, నియమితులయ్యారు.

## మోడల్ స్కూల్ లో తెలుగు,ఇంగ్లీష్ బోధించుటకు దరఖాస్తులు

**ఇల్లందకుంట,జూలై10( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం టేకుర్తి



మోడల్ స్కూల్ లో పని గంటల ప్రతిపాదికన తెలుగు, ఇంగ్లీష్ బోధించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డి.అయిలయ్య తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పీజీటీ తెలుగు పోస్టుకు ఎంఏ (తెలుగు) బీఈడీ , పీజీటీ ఇంగ్లీష్ ఎంఏ (ఇంగ్లీష్ ) బీఈడీ చేసి, టెట్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు.. అభ్యర్థులు సర్టిఫికెట్ జిరాక్స్ లను జూలై12 లోపు పాఠశాల లో అందజేయాలన్నారు.

## జనాధరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

**ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి**



**కొడిమ్యాల,జూలై 10,(ప్రజాజ్యోతి)::**
ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.గత కొద్ది రోజులుగా నడుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వివాదంపై గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారుడు నష్టపోకూడదని డబ్బులు ఇచ్చానని ప్రజా ప్రభుత్వంలో ఏఒక్క నిరుపేద కూడా నష్టపోకూడదని అన్నారు.స్థానికంగా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అనవసర ఆరోపణలు చేస్తున్నారని,ఇలాంటివి పురావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో అవినీతికి అంతే లేకుండా దోచుకున్నారని ప్రతి పనికి కమిషన్లు తీసుకున్న రోజులున్నాయని వాటి వివరాలు తొందర్లోనే బయటపెడతామని,మరొకసారి బురదజల్లే రాజకీయాలు చేస్తే సహించేది లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చెంచా రాజకీయాలు చేయవద్దని,ప్రజా సంక్షేమ పథకాలపై,కాంగ్రెస్ కార్యకర్తలపై అర్థం లేని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు,కడారి మల్లేశం,చంద్రమోహన్ రెడ్డి,రాజేందర్,వినోద్ రెడ్డి,రాజేష్,పర్లపల్లి ప్రసాద్,జలెందర్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**-పెద్దపల్లి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి),జూలై 10:**
తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో 1, హాకీ అకాడమీ గచ్చిబౌలి లో బాలురు 24 బాలికలు 24. 2, అథ్లెటిక్స్ అకాడమీ గచ్చిబౌలిలో బాలురు 15 బాలికలు 15. 3, హ్యాండ్ బాల్ అకాడమీ ఎల్బీ స్టేడియంలో బాలురు 14 మాత్రమే 4, ఫుట్బాల్ అకాడమీ ఎల్బీ స్టేడియం లో బాలురు 24 మాత్రమే 20 25 బి 26 సంవత్సరానికి గాను బాల, బాలికలకు ప్రవేశ ఎంపిక పోటీలు జూలై 15, 16వ తేదీల్లో నిర్వహించబడునని .ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పెద్దపల్లి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో పాల్గొనేవారు తెలంగాణ క్రీడాకారులు మాత్రమే అర్హులని. 12 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని అన్నారు. క్రీడాకారులు ఈ క్రింది డాక్యుమెంట్స్ ను తమ వెంట తీసుకొని వెళ్లాలని తెలిపారు. 1, క్రీడల సర్టిఫికెట్స్ మెరిట్/ పార్టిసిపేషన్. 2 ,వయస్సు మరియు స్టడీ ప్రస్తుత పాఠశాల /కళాశాల నుండి. 3, జనన ధ్రువీకరణ పత్రం తహసిల్దార్/ గ్రామపంచాయతీ/ మున్సిపాలిటీ/ కార్పొరేషన్నుండి 4, పది పాస్పోర్ట్ ఫొటోస్ లేటెస్ట్. 5, ఆధార్ కార్డ్ నివాస ధ్రువీకరణ పత్రములను సమర్పించాలని కోరారు.

# గురువులకు గౌరవం ఘనంగా... గురుపౌర్ణమి సంబురాలు

**మండలోజ స్వాతి,అధ్యాపకురాలు, జగిత్యాల**



**జగిత్యాల టౌన్, జూలై10,(ప్రజాజ్యోతి):**
గురుపౌర్ణమి అనేది జ్ఞానాన్ని ప్రసాదించే గురువుల పట్ల కృతజ్ఞతగా జరుపుకునే పవిత్రమైన పర్వదినం. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించబడతాయి. ఈ రోజున విద్యార్థులు తమ గురువులను గౌరవిస్తూ, వారి ఆశీర్వాదాలను తీసుకుంటారు. నేడు దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ఆధ్యాత్మిక సంస్థలు, గురుకులాలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాయి జగిత్యాల పట్టణానికి చెందిన అధ్యాపకురాలు మండలోజ స్వాతి గురుపౌర్ణమి గురించి వివరిస్తూగురువు అనగా "గు" అంటే అంధకారం, "రూ" అంటే దీపం ౦ అంటే అజ్ఞానాన్నికొనసాగించే జ్ఞాన దీపం అని అర్థం. విద్య, ధర్మం, ఆధ్యాత్మికత, శిక్షణ, ఆచరణ ౦ అన్నింటికీ మార్గదర్శకులుగా గురువులు ఉన్నారు. మహర్షి వేదవ్యాసుడి జన్మదినాన్ని గురుపౌర్ణమిగా గుర్తించి, ఆయనే సమస్త వేదాలను సంకలనం చేసిన మహాత్ముడు. అందుకే ఈ రోజున వేదవ్యాసుని కూడా 'ఆది గురువు'గా పూజిస్తారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు పూలు సమర్పిస్తూ, పాదాభివందనం చేస్తూ, కృతజ్ఞతలు తెలియజేస్తారు పాఠశాలలలో గురు వందన కార్యక్రమాలు, కవిసమ్మేళనాలు, విద్యార్థుల నుండి గురువులపై నిబద్ధత గల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు గురువులకు కానుకలు అందించి, స్మృతిచిహ్నాలు ఇచ్చారు.కేవలం విద్యనే కాదు, జీవన మార్గాన్ని చూపే వారు గురువులు. మానవత్వం, ధైర్యం, ఆదర్శం, సమర్పణ ౦ ఇవన్నీ గురువుల చేత నేర్చుకునే విలువలే. మంచి గురువు జీవితాన్ని వెలిగించే దీపం వంటివాడు. అలాంటి గురువులను గౌరవించడం మన సంస్కృతిలో ఒక గొప్ప సంప్రదాయం అని అన్నారునేటి సమాజంలో తల్లిదండ్రులు తర్వాత గొప్ప స్థానం పొందినవారు ఉపాధ్యాయులు. వారి ప్రేరణ వల్లే విద్యార్థులు విజ్ఞానం వైపు దారి తీస్తారు. గురుపౌర్ణమి మనకు గురువుల పట్ల గౌరవాన్ని, ఆచారాన్ని గుర్తు చేస్తుంది. ఈ పర్వదినాన్ని పాటిస్తూ, మన జీవితాల్లోని గురువులకు హృదయపూర్వక నమస్సులు చెప్పేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని తెలిపారు.

# పలు అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష**

**ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి**





**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బిఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జగిత్యాలశాసనసభ్యులు డాసంజయ్ కుమార్.ఎమ్మెల్యేసమీక్ష సమావేశంలోసూచించిన అంశాలు.జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష నిర్వహించారు.జగిత్యాల పట్టణానికి మంజూరైన 50 కోట్లు విలీన ప్రాంతాలకు మంజూరు ఆయన 20 కోట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, వాటర్ కు మంజూరైన 32 కోట్లు,అమృత్ స్కీమ్ 38 కోట్లు,జనరల్ ఫండ్,15వ ఫైనాన్స్, ఎల్ఆర్ఎస్, స్టాంప్ డ్యూటీ ఇతర నిధులు తో చేపట్టాల్సిన పనులపై చర్చించారు.అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ కాలనీలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు,కరెంట్ పోల్స్,ట్రాన్స్ ఫార్మర్,వీధి దీపాలు ఏర్పాటు అంచనాలు రూపొందించడం. పట్టణంలో నూతనంగా మంజూరైన రోడ్ల విషయం లో డ్రైనేజీ,పైప్ లైన్ ల విషయం లో ముందస్తు చర్యలు తీసుకోవాలని,రోడ్డు వేసిన తర్వాతా మళ్ళీ తవ్వడం వంటివి పునరావృతం కాకుండా చూడాలి.ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి.వర్షా కాలం దృష్ట్యా పట్టణంలో దోమల నివారణ చర్యలు,ఫ్యాగింగ్,ఆయిల్ బాల్స్, గుంతలు పూడ్చడం చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై ఆర్ పి లతో కలిసి వార్డు అధికారులు అవగాహన,కర పత్రాల పంపిణీ చేయటం చేయాలి. రెవెన్యూ ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచే యాలి.రెవెన్యూ విభాగం లో అవసరమైతే వార్డు ఆఫీసర్ లను వాడుకోవాలి.వార్డు ఆఫీసర్ లు ఉండడానికి ఒక కార్యాలయం అవసరం ఆ విధంగా చర్యలు తీసుకోవాలి. పట్టణంలో జరుగు తున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. నూతన నిర్మాణాల విషయంలో లేఔట్,చట్టబద్ద అనుమతితోనే నిర్మాణాలు చేపట్టాలని, వార్డుఅధికారి నిరంతరపర్యవేక్షణ ఉండాలని, సమస్యను ఉన్నతఅధి కారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏఈలుశరన్, అనిల్,రెవెన్యూ, ఇంజనీర్ అధికారులు, శానిటరీ విభాగం,వార్డు ఆఫీసర్లు,ఆర్పిలు,మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లోరెడ్ కలర్ డే సెలబ్రేషన్



**మెట్ పల్లి ప్రతినిధి, జులై 10, ప్రజా జ్యోతి :**
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మన్నెమ్మ ఆదేశానుసారం గురువారం పట్టణం లోని గాజులపేట అంగన్వాడి సెంటర్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకి, తల్లులకు రెడ్ కలర్ డే సెలబ్రేషన్ చేయడం జరిగింది. దాంట్లో భాగంగా ఎరుపు రంగు ఉన్నటువంటి వస్తువులను, చూపిస్తూ ఎరుపు రంగును పిల్లలకు పరిచయం చేయడం జరిగింది.తదానంతరం పిల్లల ఎత్తులు బరువులు చూడడం జరిగింది పిల్లలకు తల్లులకు పౌష్టికా ఆహారంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా శిరీష తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వాకర్స్ సంఘాల ప్రతినిధులు

### -ఓపెన్ జిమ్ లను మరమ్మత్తులు చేయాలి



**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):**జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన ను పట్టణంలోని వివిధ వాకర్స్ సంఘాల ప్రతినిధులు గురువారం రోజున కలిశారు. ఈసందర్భంగా వారు జగిత్యాల పట్టణములోఉన్న ఓపెన్ జిమ్స్ వాటి మెయింటెనెన్స్, ఫ్లోర్ రిపేరింగ్ సమస్యలను వివరిస్తూ పరిష్కారం కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు ఈమేరకు వినతిపత్రం అందజేశారు.వాకర్ అసోసియేషన్ ల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమిషనర్ వెంటనే ఏఈ ని పిలిపించి టెండర్ ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా సూచించారు. వీలైనంత తొందరలోనే పట్టణంలోని ఓపెన్ జిమ్ లు మెయింటెనెన్స్ రిపేర్ చేయడం గ్రౌండ్స్ 10 రోజులకు ఒకసారి క్లీన్ చేయించడం జరుగుతుందని కమిషనర్ స్పందన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధరూర్ క్యాంపు వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వర్ రావు,రైల్వే ట్రాక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లారం రాజయ్య, వివేకానంద మినీ స్టేడియం అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న,మున్సిపల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు పాత సుధాకర్,ఎస్ కే ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

### మాజీ ఎంపీపీ జీనుగూర్ అని మీ రెడ్డి

**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతిః**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తలుసమన్వయంతో కలిసి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి , కిష్ట పురం , వాంకుడోత్ తండ గ్రామలలో గురువారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్, వాంకుడోత్ గోపి, గట్టు నరసింహాచార్యులు అధ్యక్షతన ఏర్పాటు చేయగాఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చినరాయపర్తి బీఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, మాజీ సర్పంచులు వాంకుడోతు సర్జన్ , నవీన్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు చెంగేల ఇందిర, చెంగేల అశోక్, మందపురి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ




**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీకి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి జగిత్యాల పట్టణానికి చెందిన చెట్టే గంగరాజు కి రూ .24,000/-సామల రిషికా కి:రూ .11,000/- ఆరవెల్లి గ్రామానికి చెందిన మంద రాజవ్వ రూ .11,000/- మంజూరైన చెక్కులను గురువారం రోజున జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవెల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లాల ఆనంద్ రావు, వాళ్లేం మల్లేశం, గాజుల శ్రీనివాస్, వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్, గంగిపెల్లి శేకర్,పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగా అభివృద్ధికి 25 వేల విరాళము ఎంతో ఉపయోగపడుతుంది



**రఘునాథపల్లి, జులై 10( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ అశ్వరావు పల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం స్థానిక ప్రముఖులు, న్యాయవాది పొట్లపల్లి వరప్రసాద్ రావు రూ. 25,000/- విరాళంగా అందించారు. ఈ నిధులను విద్యార్థులక్రీడాయూనిఫార్మ్‌లుకొనుగోలుకుఉపయోగించనున్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శోభన్ బాబు మాట్లాడుతూ,సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు పొట్లపల్లి వరప్రసాద్ రావు మా పాఠశాల విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం ఇచ్చిన రూ. 25,000/- విరాళం ఎంతో విలువైనది. ఈ సహకారం విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించడమే కాక, సమాజానికి మంచి పౌరులుగా ఎదగటానికి దోహదపడుతుంది. ఇలాంటి విరాళాలు మా పాఠశాల విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయి. క్రీడా రంగంలో అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. వరప్రసాద్ రావుకు పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.అని పేర్కొన్నారు. అధ్యాపకులు,విద్యార్థులు,గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయవాది కి కృతజ్ఞతాభివందనలు తెలియపరిచారు.

## కేశవాపురంలో శంకరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యావసరాలు అందజేత

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతిః**
మండలంలోని కేశవాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన శంకరమ్మ కుటుంబ సభ్యులనురాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన పెందుర్తి శంకరమ్మా ఇటీవల మరణించగా, గురువారం వారి కుటుంబ సభ్యులను ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ములుగురి పున్నమయ్య మరియు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**బయ్యారం,జులై 10. ప్రజా జ్యోతిః**
ఉద్యాన,పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో గొల్లగూడెం గ్రామం వద్ద మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ గాదుల కేతమల్లు,ఎస్ఐ తిరుపతి,మాజీ సర్పంచ్ రాజు,వ్యవసాయ అధికారి రాంజీ,ఏఈఓ అఖిల్,ఆయిల్ ఫిల్డ్ మానిటరింగ్ ఆఫీసర్ కర్నాకర్ ఫినాలెక్స్ ఎఫ్ఓ కోడి అరుణ్ ,ప్రజా ప్రతినిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ఆయిల్ పామ్ పంట లాభాల గురించి, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు.